శ్రీసరస్వతీనగర్ కాలనీ కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి

మన్సూరాబాద్, మే 20: మన్సూరాబాద్ డివిజన్ పరిధి శ్రీసరస్వతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశాన్ని కాలనీలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగేందర్‌రెడ్డి, రాంకిషన్, ప్రధానకార్యదర్శిగా జుమ్‌కిలాల్, సంయుక్త కార్యదర్శిగా వేణుగోపాల్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా యాదగిరి, కోశాధికారిగా శ్రీధర్‌రెడ్డి, ఉప కోశాధికారిగా రవి, కార్యవర్గసభ్యులుగా కేదారి, రాజేశ్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, దయాకర్, హన్మంతు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటిని సత్వరమే పరిష్కరింపజేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మట్టికుప్పలను తొలగింపజేస్తున్న కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి

అంబర్‌పేట, మే 20 : అకాల వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పెరుకుపోయిన మట్టికుప్పలను సోమవారం జీహెచ్‌ఎంసీ సిబ్బందితో తొలగింపజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, సంజీవ్, గోవింద్, అర్జున్, శ్రీకాంత్, హరినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేటలో తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం

బడంగ్‌పేట, మే 20: బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయం సోమవారం నుంచి బడంగ్‌పేటలో కొలువుదీరింది. నూతన కార్యాలయంలో తహసీల్దార్ మాధవిరెడ్డి పూజలు చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అన్ని రూమ్‌లను తిరిగి పరిశీలించారు. సౌకర్యాల గురించి తహసీల్దార్ మాధవిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. బాలాపూర్ నుంచి బడంగ్‌పేటకు తహసీల్దార్ కార్యాలయాన్ని మార్చడానికి అధికారులకు తలపానం తోకకు వచ్చింది. స్థానికంగా ఉన్న కొంత మంది కార్యాలయాన్ని మార్చకుండా అడుగడుగునా ఆటంకాలు కల్పించారు. బాలాపూర్‌లో ఉన్న తహసీల్దార్ కార్యాలయం ఇరుకుగా ఉండటం వలన సిబ్బందికి కూర్చోవడానికి వీలు లేకుండా ఉండేది. దీంతో అధికారులు నిత్యం ఇబ్బందులు పడేవారు. కార్యాలయానికి వచ్చే వారికి సైతం ఇబ్బంది కరంగా ఉండేది. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఏర్పాటు చేసిన కొత్తలోనే అప్పటి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి బడంగ్‌పేటలో ఉన్న పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనం కావాలని కలెక్టర్‌కు విన్నపించారు. అయితే స్థానికంగా ఉన్న సమస్యలతో తహసీల్దార్ కార్యాలయం తరలించడానికి అనేక సమస్యలు సృష్టించారు. వాటర్ వర్క్స్ కార్యాలయానికి ఇవ్వాలని, మరో కార్యాలయానికి ఇవ్వాలని అప్పట్లో డిమాండ్ పెట్టారు. అందరికి అనువైన స్థలంలో ఉన్న భవనం తహసీల్దార్ కార్యాలయానికి కావాలని రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్‌తో అనుమతి తీసుకున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకున్న తర్వాత కూడా భవనం తాళం తీయకుండా కొంత కాలం జాప్యం చేశారు. చివరకు ప్రజా ప్రతినిధులు కొంత మంది స్థానికులను రెచ్చ గొట్టే ప్రయత్నం చేశారు. బాలాపూర్‌లో అఖిలపక్షం ఏర్పాటు చేశారు. బాలాపూర్‌లోనే తహసీల్దార్ కార్యాలయం ఉంచాలని వారు డిమాండ్ చేశారు. తరలించ నివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరికలు చేశారు. చివరకు కలెక్టర్ వరకు ఈ వివాదం వెళ్లింది. కలెక్టర్ చెప్పిన్నప్పటికి బడంగ్‌పేట మున్సిపల్ కమిషనర్ సైతం ఇందులో జోక్యం చేసుకోవడం మరింత సమస్య వివాదస్పదంగా మారింది. ఎట్టకేలకు అధికారులు తహసీల్దార్ కార్యాలయాన్ని మార్చేశారు.

తహసీల్దార్ కార్యాలయంలో కూర్చోని వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో సూరజ్ కుమార్ చిత్రంలో తహసీల్దార్ మాధవిరెడ్డి

హెచ్ఐవీ సోకిన వారిపై వివక్ష చూపొద్దు

అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ స్మారక దినోత్సవంలో పాల్గొన్న వైద్యులు

ఆర్కేపురం, మే 20 : హెచ్ఐవీ సోకిన వారిపై వివక్ష చూపరాదని డాక్టర్ అరుణ అన్నారు. సోమవారం డివిజన్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ-జిల్లా ఇంటిగ్రేటెడ్ (స్ట్రాటజీ ఎయిడ్స్) (దిశ) ఆధ్వర్యంలో అడిషనల్ డీఎంహెచ్‌వో డా.అరుణ అధ్యక్షతన అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ స్మారక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవీతో మరణించిన వారి ఆత్మశాంతి కోసం ఈ కార్యక్రమాన్ని 1983 నుంచి అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నారని తెలిపారు. హెచ్ఐవీ సోకిన వారిపై వివక్ష చూపడంతో పాటు ఉద్యోగం నిరాకరించడం చేస్తే జరిమానాతో పాటు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దిశ సీఎస్‌వో రమేశ్, మెడికల్ అధికారి డా.వెంకటరమణ, ఎన్.రఘు, విజయేందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి యోగా శిక్షణ తరగతులు

ఆర్కేపురం, మే 20 : విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచే యోగా విద్యను అందజేయాలనే ఉద్దేశంతో బాలల వ్యక్తిత్వ వికాస యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇస్మాయిల్ గురూజీ తెలిపారు. సోమవారం యోగా శిక్షణ తరగతులకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి 31వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు గల విద్యార్థులకు హుడా కాంప్లెక్స్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాల కోసం 9603256572కు సంప్రదించాలని కోరారు.

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఇస్మాయిల్ గురూజీ, డ్రిల్‌మాన్ క్రాంతి

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

విద్యార్థులకు మెమెంటోలు అందజేసి సన్మానిస్తున్న రాజేశ్ యాదవ్

చాదర్‌ఘాట్, మే 20:విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఏక్తా జన శక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు రాజేశ్ యాదవ్ అన్నారు. రాష్ట్ర స్థాయి బాక్సింగ్‌లో విజయం సాధించిన క్రీడాకారులను రాజేశ్ యాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా రాజేశ్ యాదవ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చని, తల్లిదండ్రులు పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులు కరిష్మా, రాణి, షిండే, వైష్ణవి, అఖిల్ రాజ్, అఖిలేశ్, పునీత్, ఆర్యన్‌లను రాజేశ్ యాదవ్ అభినందించారు. కోచ్ ప్రతాప్, శశి, మహ్మద్ ఇషాక్ ఖురేషీ, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు

ఆర్కేపురం, మే 20 : మలేషియాలో నిర్వహించిన 20వ ఇంటర్నేషనల్ జోజు-ర్యూ ఐపో సిటీ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ 2024 పోటీల్లో నగరానికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. జపాన్ షోటకాన్ అసోసియేషన్ షీకో కరాటే-డూ సంస్థకు చెందిన ముగ్గురు విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో మెడల్స్ సాధించినట్లు జపాన్ షోటకాన్ అసోసియేషన్ షీకో కరాటే డూ సంస్థ నిర్వాహకులు వై.ఆర్.శివకుమార్ తెలిపారు. కట్టాస్ విభాగంలో జైకార్తికేయన్. తమన్, ఏ.ఎస్.ఎన్.గౌతమ్ రజత పతకాలు సాధించగా సీనియర్ కట్టాస్ విభాగంలో మాస్టర్ వై.ఆర్.శివకుమార్ స్వర్ణపతకం కైవసం చేసుకున్నారు. అదే విధంగా కుమిటేలో జైకార్తికేయన్ రజత పతకం సాధించగా తమన్, ఏ.ఎస్.ఎన్. గౌతమ్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు.

మెడల్స్ సాధించిన చిన్నారులతో మాస్టర్ వై.ఆర్.శివకుమార్

కార్మికుల సేవలు వెలకట్టలేనివి

సైదాబాద్, మే 20 : వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్, హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో శ్రామిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన 'ఏది ప్రగతి' అనే అంశంపై కవితలు, పాటలు నిర్వహించారు. వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ కార్మికుల సేవలు వెలకట్టలేని వన్నారు. కార్మికుల సేవలను గుర్తించి శ్రామిక దినోత్సవాలను జరుపుకుంటున్నట్లు తెలిపారు. రచయితలు, గాయకులు గొర్తి వెంకట లక్ష్మి, డాక్టర్ లక్ష్మణాచార్యులు, వెంకటలక్ష్మి, ఎం.ఎం ప్రసాద్, అరుణ శ్రీనివాస్ పాల్గొనటంతో వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. నృత్యాకళాకారిణులు ప్రవీణ, మోక్షంజని నృత్యప్రదర్శన పలువురిని అలరించింది.

కవులు, గాయకులను సన్మానించిన వైఎస్ఆర్ మూర్తి

రైల్లోంచి జారిపడిన విద్యార్థినికి తీవ్ర గాయాలు

కాచిగూడ, మే 20: ప్రమాదవశాత్తు రైల్లోంచి జారిపడిన విద్యార్థికి తీవ్ర గాయాలైన ఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బొగ్గులఅడ్డా ప్రాంతానికి చెందిన రమేశ్ కూతురు గువ్వ విజయ(14) 7వ తరగతి చదువుతున్నది. కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం లింగంపల్లికి వెళ్లడానికి కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైల్లో వెళ్తుండగా కుటుంబ సభ్యులందరు ఎక్కారు. తండ్రి రమేశ్ రైలు ఎక్కకపోవడంతో కూతురు విజయ తండ్రి కోసం ఎదురు చూసింది. ఈ క్రమంలో విద్యార్థి ప్రమాదవశాత్తు కిందకి జారిపడింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విజయను మెరుగైన చికిత్స కోసం గాంధీ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ బీజీ ప్రసాద్‌రావు తెలిపారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న పెన్షనర్లు

మలక్‌పేట, మే 20: పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మ్యాక్స్ విజన్ నేత్ర వైద్యశాల వైద్యులు పెన్షనర్లకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సలీంనగర్ కాలనీలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో పెన్షనర్లు తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మ్యాక్స్ విజన్ నేత్ర వైద్యశాల ఈహెచ్ఎస్ మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ పదవీ విరమణ పొంది శేష జీవితాన్ని గడుపుతున్న పెన్షనర్లకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించే అవకాశం లభించటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మ్యాక్స్ విజన్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాక్స్ విజన్ నేత్ర వైద్యశాల మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ మహేశ్, అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్, ప్రధాన కార్యదర్శి చోళ ఓంప్రకాష్ యాదవ్, అసోసియేట్ ప్రెసిడెంట్ మదన్‌మోహన్‌రావు, కోశాధికారి ప్రసాదరావు, పాల్గొన్నారు.

ఇండ్లపై నుంచి విద్యుత్ వైర్లను తొలగించండి

కందుకూరు, మే 20 : ప్రమాదంగా ఇండ్లపై నుంచి ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని కాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని కొత్తగూడలో కాలనీలో నుంచి పలువురి ఇండ్లపై విద్యుత్ వైర్లు పోయాయని, వాటిని తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారులను కోరిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు పర్యాయాలు విద్యుత్ వైర్లు తెగడపోవడంతో ప్రమాదం తప్పినట్లు వివరించారు. తాజాగా సోమవారం వైర్లు తెగిపోవడం వల్ల వైర్లను సరిచేయడానికి విద్యుత్ సిబ్బంది రావడంతో వారు అడ్డుకున్నారు. దీంతో విద్యుత్ ఏఈ రమేశ్‌గౌడ్ ఎంతో సముదాయించిన వినలేదు. వైర్లు ఇలానే ఉంటే ప్రమాదమని తెలిపారు. వైర్లను ఇండ్లపై నుంచి తొలగించాలని వాటిని సరిచేయవద్దని కోరారు. చివరకు ఎస్సై శ్రావణ్ కుమార్ కలుగజేసుకొని సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పడంతో కాలనీ వాసులు ఒప్పుకున్నారు. కాలనీ వాసుల ఖదీర్, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఖలీల్ పాల్గొన్నారు.

వైర్లను తొలగించాలని కోరుతున్న కాలనీ వాసులు

రోడ్డుకు మరమ్మతులు

ఎల్బీనగర్ , మే 20: కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ కమర్షియల్ ట్యాక్స్ కాలనీ రోడ్డు నంబర్ 3లో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ పైప్‌లైన్‌పై గల రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను చేపడుతున్నారు. జలమండలి అధికారుల పర్యవేక్షణలో మరమ్మతు పనులు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. డ్రైనేజీ పైప్‌లైన్ చేపట్టిన నేపథ్యంలో పాడైన రోడ్డును ప్యాచ్ వర్క్‌తో సీసీ బెడ్డింగ్ వేసి రోడ్డును వేసే పనులు చేపడుతున్నారు. ఈ పనులు త్వరగా పూర్తిచేస్తే ఈ వీధిలో డ్రైనేజీ ఇబ్బందులతో పాటుగా రోడ్డు ఇబ్బందులు కూడా తొలగిపోతాయని స్థానికులు పేర్కొంటున్నారు. అందుకు అనుగుణంగా జలమండలి అధికారులు పనులు చేపడుతున్నా వర్షాల నేపథ్యంలో కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయి. కాలనీవాసుల ఇబ్బందులు తొలగించేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు పూర్తి చేయాలని కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ కోరారు.

రేపు భాగ్యరెడ్డివర్మ జయంతి

కాచిగూడఫ సంఘ సంస్కర్త భాగ్యరెడ్డివర్మ జయంతి ఉత్సవాలను 22 సాయంత్రం ఛాదర్‌ఘాట్‌లోని ఆది హిందూ భవన్‌లో ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు లీగ్ అధ్యక్షుడు రాహుల్ అమ్‌లోక్‌శాస్త్రీ తెలిపారు.

అసంఘటిత కార్మికుల హక్కులపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న మెట్రో పాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పారా లీగల్ వలంటీర్ సత్యనారాయణ రాజు

సైదాబాద్, మే 20: మెట్రో పాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాంపల్లి ఆధ్వర్యంలో సోమవారం సైదాబాద్ లక్ష్మీనగర్ వెంకటేశ్వరాలయం ఆవరణలో అసంఘటిత భవన నిర్మాణ కార్మికుల సామాజిక భద్రతా చట్టం-2008పై కార్మికులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్రో పాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పారా లీగల్ వలంటీర్ సత్యనారాయణ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగే మరణాలు, అంగ వైకల్యానికి గురైన క్షతగాత్రులకు లభించే వైద్యపరమైన అంశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పొందే ప్రయోజనాలను తెలియజేశారు. వీధి వ్యాపారులతోపాటు అసంఘటిత కార్మిక సంఘంలోని కార్మికులందరికీ సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఉద్యోగులందరికీ రక్షణ, ఆరోగ్యం, పర్యవేక్షణ ప్రయోజనాలు, ఉపాధి హక్కు చట్టం-1996 సృష్టం చేస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకొచట్టంతో ఆరోగ్యం, భద్రతా కారణాలపై ఏదైనా సహేతుకమైన చర్య తీసుకున్న దీంతో ఉద్యోగులకు రక్షణ కవచకంగా పనిచేస్తుందని, అసంఘటిత కార్మికుల హ క్కుల ఉల్లంఘనలు జరిగితే చట్ట పరమైన చర్యలుంటాయిని వివరించారు. భవన నిర్మాణ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలి

పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, మే 20 : డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో స్థానిక పారిశుధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్‌లోని కమలానగర్‌లో స్థానికుల ఫిర్యాదు మేరకు పారిశుధ్య కార్మికులతో కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం ఉండడంతో కాలనీవాసులు అనారోగ్య బారిన పడే అవకాశముందని, పారిశుధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. కాలనీవాసుల నుంచి మళ్లీ ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు టీవీ రావు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కాలనీవాసులు ఉన్నారు.

25న సైకాలజిస్టులకు శిక్షణ

చిక్కడపల్లి, మే 20 : సైకాలజిస్టుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు సైకియాట్రిస్ట్ డాక్టర్ రవ్వ హరికుమార్‌తో 25న జాతీయ స్థాయి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రొగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్, డాక్టర్ వీజే క్వార్లిన్ తెలిపారు. సోమవారం అశోక్‌నగర్‌లో డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో వారు వివరాలు వెల్లడించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, మే 20 : వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను విద్యుత్ మరమ్మతు పనుల నిమిత్తం మంగళవారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్ ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ దిల్‌సుఖ్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 10 వరకు, 11కేవీ మూసారాంబాగ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, 11కేవీ ఎస్‌బీఐ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, 11కేవీ ద్వారకపురం ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటలవరకు, 11కేవీ శ్రీవెంకటేశ్వరాలయం ఫీడర్ పరిధిలో ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

హయత్‌నగర్‌లో...

హయత్‌నగర్, మే 20 :విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనుల దృష్ట్యా 11కేవీ ఆలిండియా రేడియో ఫీడర్, 33/11 కేవీ ఆటోనగర్ సబ్‌స్టేషన్ నుంచి సప్లయ్ చేసే విద్యుత్‌ను ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిలిపివేయనున్నట్లు హయత్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లెక్చరర్స్ కాలనీ ఫీడర్ నుంచి 33/11కేవీ హయత్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ, వినాయక్ నగర్ కాలనీల్లో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆర్టీసీ కాలనీ, ఆర్టీసీ సూపవైజర్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, ఎల్ఐసీ కాలనీ, వీరభద్ర కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సరఫరా అంతరాయానికి సహకరించాలని కోరారు.

వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ,మే 20: గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(30)సోమవారం రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడు ఆకుపచ్చ రంగు చొక్కా, గోధుమ రంగు ప్యాంట్ ధరించి, 5.5 అడుగుల ఎత్తు ఉన్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712568495 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థి అదృశ్యం

గణేశ్ (ఫైల్)

సైదాబాద్, మే 20 : స్నేహితుడి ఇంటికి వెళ్లిన విద్యార్థి అదృశ్యమైన సంఘటన సోమవారం సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సైదాబాద్ న్యూ సుబ్రమణ్యంనగర్‌కు చెందిన ఎల్లమ్మ,ఎల్లయ్యల మనువడు గణేశ్ చిన్నప్పటి నుంచి వీరి వద్దనే ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ఆదివారం రాత్రి స్నేహితుడికి వెళ్తానంటే వద్దనడంతో ఉదయం వారు నిద్రలేచేసరికి గణేశ్ ఇంట్లో కన్పించకపోవటంతో అతడి ఆచూకీ కోసం స్థానికంగా ఉన్న స్నేహితుల, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై శివాజీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి

ముషీరాబాద్, మే 20: జీపీ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురినీ విశేషంగా అలరించింది.

ముగిసిన బీరప్పస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

మన్సూరాబాద్, మే 20: మన్సూరాబాద్ డివిజన్ పరిధి సరస్వతినగర్ కాలనీ సమీపంలోని శ్రీ బీరప్పస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలను నాలుగు రోజుల పాటు వైభవంగా నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని చివరి రోజున సోమవారం బీరప్ప కామరాతి స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం బలి కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ కర్రె శంకర్, ప్రధానకార్యదర్శి జమ్ము కృష్ణయ్య మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు నిర్వహించిన శ్రీ బీరప్పస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు సహకరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు నర్రి రామలింగం, మాలిగ లింగం తదితరులు పాల్గొన్నారు.


అతిథులను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

PUBLIC NOTICE

The General Public is hereby informed that my Clients **1) Smt. RACHAKONDA RAMAKOTESHWAR, S/o. Late Rachakonda Ramanarasaiah, 2) Smt. RACHAKONDA NAGALAXMI, W/o. Rachakonda Ramakoteshwar Rao and 3) SRI RACHAKONDA SHABARINATH, S/o. Rachakonda Ramakoteshwar Rao,** intending to purchase the below mentioned schedule of property from its owners i.e., **1) SRI TUMMALAPALLI POTHA RAJU, 2) SRI JWALA NARSIMHA MURTHY, 3) SR